21

# అసలు - వడ్డీ

"పోస్టుమెనింకా రాడేమిటో..."

పావనమూర్తి గొణుగుడు విని గమ్మత్తుగా నవ్వింది సత్యవతమ్మ, కాఫీ గ్లాసు అందిస్తూ.

"ఎందుకండీ పేపర్ కుర్రాడు గానీ పోస్టుమెన్ గానీ రావడం కాసింత ఆలస్యమైతే కొంపలంటుకు పోతున్నంత ఇదై పోతారు!" వచ్చే నవ్వును పెదాల మీద ఆపేసింది.

"అదికాదు సత్యం, టైమిప్పుడు పావు తక్కువ పదైంది. తొమ్మిదిన్నరకే రావాల్సిన పోస్టుమెనింకా రాలేదంటే..!" ఉబుసుబోని సంజాయిషీ ఇవ్వబోయాడు భార్యకు

"దానికెన్నో కారణాలుంటాయి. ఉత్తరాలెక్కువగా రావచ్చు, ఈ రోజు టపా ఆలస్యంగా రావచ్చు లేదా మీకుత్తరాలేవీ రాక పోవచ్చు..."

"ఔననుకో..." ఇంకేమనాలో తోచలేదు. చదివిన పేపర్లో దూరిపోయింది తలకాయ.

సర్వీసులో ఉండగా సవాలక్ష ఫిరాకిల్స్ చేసి అందరిలో అసాధ్యుడనిపించుకున్న పావనమూర్తికి-రిటైరైన నాడు గుండె బరువెక్కిన మాట వాస్తవమే కాని అదే రోజు మరో ముగ్గురు కోవర్కర్సు కూడా రిటైరవడం మండే గుండెకు వెన్నపూస రాసినట్టయింది.

నలుగురు స్నేహితులు వేర్వేరు ఊళ్లల్లో సెటిలయారు.

నలుగురి మధ్య ఉత్తరాలు విరివిగా సాగుతుంటాయి. ఒక రింట్లో మంచిగానీ చెడుగానీ జరిగిందా ఠంచన్‌గా మిగితా ముగ్గురికి తెల్పవాల్సిందే. ఈ రోజు సినిమా చూస్తే మర్నాడు ఆ సినిమా సన్నివేశాలు వివరిస్తూ ఉత్తరం వెళ్లాల్సిందే.

"తపాలాశాఖకు మీరెన్ని జన్మల నుండి ఋణపడున్నారో ఈ జన్మలో తీర్చుకుంటున్నా" రంది సత్యవతమ్మొకసారి.

"పోస్టు....." కేకవిని తలపైకిలేచింది-పోయిన ప్రాణం లేచొచ్చినట్టు. పోస్టుమెనందించిన ఇన్‌లాండ్ లెటర్ అతని మొహాన్ని సప్త వర్ణ చిత్రంగా మార్చేసింది.

"నో...నో...నో వీల్లేదు" గొంతు చించుకు వచ్చింది కేక.

ఇదాయనకు మామూలే కాబట్టి కుటుంబ సభ్యుల నుండి ఆశించిన రెస్పాన్సు రాలేదు.

"ఏమైందండీ" చేతులు కొంగుకు తుడుచు కుంటూ వం టింట్లోంచి వచ్చి ఉత్తరం లాక్కు చదివింది సత్యవతమ్మ.

"హమ్మో హమ్మో... అయ్యయ్యో...ఎంత పనైందీ నేనేం జెయ్యాల్రో భగవంతుడా!" గుండెలు బాదు కుంది. అప్పుడే దొంగలు దోచేసినట్టు వణికి పోతుంది.

"అబ్బా ఏమిటత్తయ్యా మీరు గూడా అసలేముందా ఉత్తరంలో?" జడ అల్లుకుంటున్న భూజాత వచ్చేసింది హడావుడిగా. వరదల్లో కొంపాగోడూ కొట్టుకుపోయిన నిరాశ్రయుల్లా ఇదై పోతున్న అత్తా మామల వాలకంచిరాకు తెప్పించిందావిడకు.

గబగబా ఉత్తరం చదివేసి

## 23

"ఆ.... ఇది నిజమా!" షాక్ తింది. ఉత్తరాన్నటూ ఇటూతిరగేసి

"ఔను.... ఇదక్కడి నుండే వచ్చింది అయ్యయ్యో... ఎంత పనైపోయిందండీ!" ఆందోళనా, అయోమయం తొంగిచూచాయి భూజాత ఆమర్దాలో. వెన్నెలలో, విరబూసిన మందారంలాగున్న మొహం ఉదయపు కలువలాగైంది. సగం అల్లిన జడ కుబుసం విడుస్తున్న తాచుపాములా వేల్లాడుతుంది వీపుమీద

ఆఫీసు ఫైల్సు ఇంట్లో చూస్తున్నపుడు రాఘురాంకు సాధారణంగా బయటి ప్రపంచం వినిపించదు-కనిపించదు. కర్ణాకర్ణిగా ఏదో వినిపించి తలపక్కకు తిరిగింది. భార్య భూజాత అందించిన ఉత్తరం గ్రహిస్తూ అడ్రసులు చదివాడు.

"విశేషమేవిటోయ్" అంటూ భార్యబుగ్గ మీద చిటికెయ్యబోయి మానుకున్నాడు.

"అబ్బా రోమ్ నగరం తగలబడ్తుంటే ఫిడేల్ వాయిస్తూ కూచున్న నీరో చక్రవర్తిలా అదేమిటండీ! ఓపక్క కొంపలంటుకుపోతున్నాయ్!"

"అబ్బబ్బా.... అసలు సంగతేదో చెప్పకుండా ఏమిటీ వెధవగోల! గోండ్రుకప్పలా అరుస్తుంటె నేనేంజెయ్యాలి, అసలే ఆఫీసు ఫైల్సు పెండింగని నేనేడుస్తుంటే...."అందా మనుకున్నాడు కాని భూజాత వాలకం వద్దని హెచ్చరించింది.

సంగతేమిటని ప్రశ్నించాడు కళ్లతో

"ఆ ఉత్తరం చదవండి ముందు" ఆజ్ఞాపించింది.

"ఏమిటో ఉత్తరం విషయాలు" గొణుక్కుంటూ విప్పాడు.

"పితృ సమానులు శ్రీ పావనమూర్తి బాబాయి గారికి నమస్కరించి వ్రాయునది.

నా రూమ్మేటు అనగా మీ కూతురు నళిని నిన్న సాయంత్రం బాత్‌రూంలో పడిపోయింది వెంటనే డాక్టరుకు చూపించాం. ఆవిడకు నెలతప్పి మూన్నెళ్లందని తేల్చేశాడు డాక్టర్. పెళ్ళి కాక ముందే తల్లి కావడం అప్రదిష్ట అని మా హాస్టల్ మేట్సుమంతా చెప్పాం. నళిని ఏ సేమితా వినలేదు. ఇప్పుడు దాని ఆరోగ్యం బాగానే ఉంది'

నళిని రూమ్మేటు సుగుణ రాసిన ఉత్తరమది.

రఘురాం నరాల్ని కొత్త కత్తులతో ముక్కలు ముక్కలుగా కోసినట్టనిపించింది. కాస్సేపు మెదడు పంజెయ్యలేదు. కళ్లల్లో ఎర్రజీరలు నాట్యమాడాయి. కోపం, ఆవేశం, ఒకేసారి ఆవహించి కుర్చీలోంచి లేపేశాశాయి. విషాదం వీణానాదం వినిపించింది. ఇల్లంతా మౌనం అలుముకుపోయింది. కాస్సేపు హృదయాల్లో ఆవేదన. బజార్లో మొహమెత్తుకు తిరిగ్గలమా? ఎంత పంజేసింది. కుటుంబ గౌరవం మట్టిలో కలిపింది.

"ఇప్పుడేం చేద్దాం నాన్నా!" తండ్రి ముందు కుర్చీలో రఘురాం చేతులు నెత్తినంటు కుంటున్నాయి.

"ఛీఛీ.... నా కడుపున చెడ బుట్టిందిరా!" మెదడులో కలియదిరిగిన బాధ పావనమూర్తి కళ్లల్లో కరిగి బిందురూపం దాల్చింది.

"అద్సరే నాన్నా! ఇప్పుడేం చెయ్యాలో ఆదాలోచించాలి గదా!"

"నాన్న కెలాగుందమ్మా?"

గడపలోనే ఎదురైన తల్లి నడిగింది నళిని కంగారుగా. నాన్నకు సీరియస్‌గా ఉందని వెంటబెట్టు కొచ్చాడు రఘురాం.

సత్యవతమ్మ కళ్లు శ్రావణమేఘాలైనాయి. గొంతు పెగల్లేదు. నళినికి భయమేసింది.

"చెప్పమ్మా నాన్న కెలాగుంది! ఎక్కడా నాన్న?" ఆందోళన, దిగులు ప్రతిధ్వనించింది గొంతులో.

"ముందీ ఉత్తరం చదివి. అందులోని విషయం నిజమో, అబద్ధమో చెప్పు!" వసారాలో కొచ్చిన పావనమూర్తి కళ్లల్లో నిప్పులు నిగనిగ లాడుతున్నాయి.

సీరియసంటే ఈ సీరియసా! విభ్రాంతిగా ఉత్తరం విప్పింది. చదివిన ఉత్తరాన్ని పక్కన పడేసి లోపలి కెళ్లబోయింది.

"మాట్లాడవేం?" తండ్రి గర్జన గుండెల్ని గుబగుబలాడించింది.

"నిజమే!" అంటూ విసురుగా వెనుదిరిగింది వసారాలోకి.

"ఓసి దౌర్భాగ్యురాలా! పెద్ద చదువులు చదివిస్తే మంచి మొగుడు దొరుకుతా డనుకుంటే"

పావనమూర్తి చేతులు కూతురు చెంపల మీద ఛెళ్లు ఛెళ్లు.

మన్నాయి. అతని కళ్లల్లోంచి మిరుగులు దుంకుతున్నాయి. సత్యవతమ్మ వచ్చి ఆపేదాకా ఆగలేదు. కోపం, రోషం రొప్పి స్తున్నాయతణ్ని.

ఇంతవరకు తండ్రి కోపానికెప్పుడూ గురికాని నళిని చెంపలు కందిపోయి మంకెన పూలైనాయి. విషణ్ణవదనయై కళ్లద్దుకుంది. ఎదపొరలోని భావతరంగాల నెటు తరలించాలో తోచక అలాగే నిలబడి పోయింది-దోషిలా.

పుష్పరాగాల్లా మెరిసే వదిన కళ్లల్లో ఏహ్యభావం; తనంటే పడిచచ్చే అన్నయ్య చూపుల్లో భయంకరమైన అసహ్యం.

"పెళ్లి కాకుండాతల్లి కాబోతున్నా వంటే, మన పరువూ మర్యాదలేగంగలో విసిరేద్దామనుకున్నావు! మా తలలు నరికేసావు గదే!"

గోడకొరిగి నోటి కడ్డం పెట్టుంది. గోడు గోడు మంటున్న తల్లివాలికం కలవరం రేకెత్తించింది.

గుండెల్లో పురుడు పోసుకున్న పెనుకేక పెదవుల చాటున భయంకరంగా/ అణిచివేయబడింది.

కొన్ని క్షణాలు మౌనం తాండవించింది.

ఒక్కగానొక్క చెల్లి.... రక్తం పంచుకు పుట్టిన చెల్లి మీద ఇంత అసహ్యమా?

రఘురాం అంతరంగం ఎదురు తిరిగింది.

వదినా వదినా అని ఆప్యాంగా పిలుస్తూ, తనకొడుకు నెత్తు

కుని లాలించి, అలరించే మరదలి మీదెందుకింత ఏహ్య భావం?

భూజాత కోపం కలిగి వాత్సల్యంగా మారింది.

పదినెలలు మోసి, కని అల్లారు ముద్దుగా పెంచిన కూతుర్ని అంత వేసి మాటలనాలా?

సత్యవతమ్మకు తప్పుచేసినట్టనిపిస్తుంది.

గుండెల మీద ఆడుకున్న కూతురు అంత రంగమేమిటో తెలుసుకోలేక రాక్షసంగా దండించడం మానవత్వమేనా?

పావనమూర్తి పంచప్రాణాలు చేతిలో కొచ్చాయి.

'ఇంతకీ అతనెవరమ్మా!' రఘురాం గొంతులో అనునయం.

"అన్నయ్యా!" రఘురాం గుండెల మీద వాలి పోయింది నళిని.

'చెప్పమ్మా! అతనెవరు, ఏంజేస్తుంటాడు?' అడిగాడు తిరిగి

"ఏకులం, ఏంగోత్రం?" నీళ్లూరిన కళ్లు తుడుచుకున్నాడు పావనమూర్తి-గాంభీర్యం తగ్గకుండా.

"అతని తల్లిదండ్రులతో మాట్లాడి పెళ్లి జరిపిస్తాం, చెప్పు తల్లీ?" తల్లి హృదయ వేదన.

"అయిందేదో అయింది; చెప్పు నళినీ!" బతిమాలింది. భూజాత.

నాలుగు జతల కళ్లు తనమీదనే దృష్టి కేంద్రీకరించడం ఆదోలా గనిపించింది-నళినికి

"అతనూ... అతను ..." భయంగా చూచింది తండ్రిని.

'చెప్పు తల్లీ?' పావనమూర్తి మనసు మెత్తబడుతుందని

తెలిసిపోతుంది.

"అతడు మాక్లాసుమేటే. పేరు ఆనంద్‌కుమార్!"

"అంటే మా తమ్ముడు కాదుగదా!" భూజాత.

"అంటే నా బామర్ది"

"ఔను!" నళిని బుగ్గల్లో నునుసిగ్గులు.

భూజాత ముఖపద్మం వికసించింది.

రఘురాంలో ఆనంధకెరట మెగసింది.

సత్యవతమ్మకు చీకట్లో నెలపొడుపులా గన్పించింది.

"కనీసం ఇల్లైనా లేని సీతాపతి కొడుక్కి నా కూతుర్ని కట్ట బెట్టాలా?" పావనమూర్తి కంఠం ఖంగు మంది.

రఘురాం కాశ్చర్యమేసింది. భూజాతకు రోషం పొడుచు కొచ్చింది.

"మా వాళ్లకు ఇల్లు లేక పోవడమేమిటీ, వాళ్లుంటుంది సొంత ఇంట్లోనే గదా!"

అదెప్పుడో తాకట్టు కెళ్లిందమ్మా! ఇప్పటి కది వడ్డీతో కలిసి తడిసి మోపెడయ్యుంటుంది. దాన్ని తెగ అమ్మినా ఋణం తీరదు" అందామనుకున్న పావనమూర్తి నేదో శక్తి నొక్కేసింది.

• • •

"ఏమండీ మనమ్మాయిని ఆనంద్‌కుమార్ స్వీకరిస్తాడం టారా? వాళ్లమ్మా నాన్న లొప్పుకుంటారా? నా తల్లి బతుకేమై పోతుందో. సత్యవతమ్మ గుండె బేజారై పోతుంది. పక్క సీట్లో కూర్చున్న భర్తకు తప్ప ఇంకెవ్వరికీ వినబడలేదు. ముందు

సీట్లో కూర్చున్న. రఘురాం-భూజాతలగ్గాడా.

బస్సు వేగంగా పరుగులు తీస్తుంది-ఇవేవీ పట్టించుకోకుండా

నళినిని ఇంట్లో ఉంచేసి బయిల్దేరారు నలుగురు-విషయ మేమిటో తెల్చుకురావాలని,

అమాయకుడనుకున్న ఆనంద్‌కుమార్ అంతవాడా !

సీతాకోక చిలకలా గంతులేసే నళిని మా తమ్ముణ్ని బుట్టలో వేసుకునే దాకా వచ్చిందా?

అదంతా ప్రేమ మహత్తేనా? నో.... నో....ఐతే కావచ్చు.

కాని... పెళ్లికాకముందే శారీరక సంబంధాలకు దారిదీస్తే దాన్నే మనాలి?

తానూ-రఘురాం అలానేచేశారా? కాదే, నిజమైన ప్రేమికు లెవ్వరూ అలా సాహించరు.

రఘురాం, తనూ ప్రేమించుకున్నామని, పెళ్లి చెయ్యా ల్సిన తల్లి దండ్రుల నడిగారు. ఒప్పుకోకపోతే మెప్పించి వాదించాయి. కట్నం ప్రసక్తి లేకుండా పెళ్లైంతర్వాతనే గదా శారీరకంగా ఒక టైంది ..

ఇంతకీ తమ్ముడేమంటాడో పెధవ! అమ్మా నాన్నలేమం టారో

అత్తమీది కోపం దుత్త మీద తీ..సట్టు అత్తామామలు నన్నెంత సాధిస్తారో...

భూజాత మెదడులో సుడులు దిరుగుతున్నా యాలో చనలు.

బస్సు కుదుపుతో బయిటి ప్రపంచంలో కొచ్చింది.

చెప్పా పెట్టకుండా ఊడిపడ్డ వియ్యంకుడూ, వియ్యపురా కూతురూ, అల్లుకణ్ని చూచి ఆశ్చర్యమేసింది సీతాపతి-రుక్మి మ్మలకు.

అక్కయ్యా! ఓహ్ బావగూడా! వ్వాట్ ఏ సర్ప్రైజ్! ఎదు వెళ్లి రఘురాం చేతిలోని సూటుకేసందు కున్నాడు ఆనం కుమార్.

“నువ్వెప్పుడొచ్చావురా తమ్ముడూ!” భూజాత అడిగిం

“నిన్ననే వచ్చా నక్కయ్యా కాని కార్డు ముక్కైనా రాయకుండా....పండగలు గూడా ఏమిలేవూ....”

“పండగలేవీ లేకుంటే అక్కాబావలు రావొద్దా? వాళ్లొచ్చి రోజే మనకు పండగ అంటూ కూతురు నుండి మనవణ్నందు టుంది రుక్మిణమ్మ.

ఎప్పుడూ విరబూసిన మందారం లాగుండే కూతుర మొహం వాడిన కలువ లాగుంది. వచ్చిన వారి మొహాల మీ ఆందోళన రేఖలు ఇదేమిటబ్బా అనుకున్నారు సీతాపతి దంపతులు.

విషయమంతా విని కొడుకును నిలదీసారు.

“మేం ప్రేమించుకున్నాం. తప్పా?” అసలేమీ జరగ నట్టుగా ఉంది ఆనంద్ కుమార్కు.

“మనసులిచ్చి పుచ్చుకోవడం బాగానే ఉంది కాని మను షులంత అడ్వాన్సవ్వాలా?” గుడ్లురిమింది భూజాత.

"ఎంత పనిజేశావురా దౌర్భాగ్యుడా!" కోపంతో ఊగిపోతున్న సీతాపతి ఇంకేవేవో తిట్టాలనుకున్నాడు కాని వారించాడు రఘురాం కళ్లతో సైగచేసి.

"అయిందేదో ఐంది. మా అమ్మాయికి నీకూ త్వరగా పెళ్ళి వాలెబాబూ!" అంది సత్యవతమ్మ.

"పెళ్లా!" ఇంకేదో అనబోయిన ఆనంద్ కుమార్‌ను తండ్రి ఉగ్రరూపం ఆపేసింది.

"పెళ్లాడక పోతే ఇంకేం చేద్దామను కున్నావురా? అవ్వా! ఎవరన్నా వింటే మొహమ్మీద ఉమ్మేస్తారు." రుక్మిణమ్మ గుండె మండి పోతుంది.

"నేను మగాన్నమ్మా - నా కప్పుడే పెళ్లా?"

"సరే లేవయ్యా! మొగాడివే, మొనగాడివే. పెళ్లిప్పుడు కాకపోతే కొండుకును చంకనెత్తుకుని చేసుకుంటావా?" తనను తాను కంట్రోల్ చేసుకుంటున్నాడు రఘురాం.

"నాకీ పెళ్లొద్దు నాన్నా!"

"నోర్మూసుకోరా భడవా!"

సీతాపతిలో కోపం, అసహనం పేరుకు పోయాయి.

'ఇంతకీ ఇప్పుడేం చేద్దా మంటారు బావగారూ!' ముసుగులో గుద్దులాటెందుకన్నాడు పావనమూర్తి

"చేసేదేముందీ! పెద్దముంధావాళ్లం, ముహుర్తాలు పెట్టించేసి తథాస్తు అందాం." తేల్చేశాడు సీతాపతి.

సత్యవతమ్మ గుండెవేగం నార్మలైంది. "కాని" పెళ్లికి

ముందు మాట్లాడుకునే విషయాలు గూడాలేవా?ఏదోగుర్తు చేశాడు ఆనంద్ కుమార్.

"మాట్లాడేముందోయ్! నేను మీ అక్కయ్యను పెళ్లాడినట్టు నువ్వు మా నళినిని పెళ్లాడాలి: ఆ రోజు మీరు మా క్షేమన్నా ఇస్తే వడ్డీతో వసూలు చేసుకోండి. అన్నీ అవే కండీషన్స్, చదువుకున్న వాళ్లం ఆ మాత్రం సంస్కారముండాలిగదా" విషయాన్ని సాగ దీయడం బాగనిపించ వేదు రఘురాంకు

సరేనన్నారంతా.

అఖిల భారత యాత్రలను అంతరాయం లేకుండా చూచొచ్చిన తృప్తి తాండవిస్తుంది అందరిమొహాల మీద కాని పావన మూర్తి మాత్రం లక్షలు సంపాదించబోయి కోట్లు పోగొట్టుకున్న వాడిలా డీలా పడిపోయాడు.

పెళ్లికి ఏర్పాట్లయినాయి.

స్ఫూర్తినిస్తున్న వేదమంత్రాలను కమ్మని నాదస్వరం పెనవేసుకుంది.

కోటేరులాంటి ముక్కు, పెద్దపెద్దకళ్లు, వంపులు తిరిగిన అవయవ సౌందర్యంతో మత్తగజంలా అడుగు లేస్తూ వచ్చి పందిట్లో కూచుంది నళిని. చూపుల్తో తినేస్తుంది ఆనంద్ కుమార్‌ను.

"బావగారూ!" పిలిచాడు సీతాపతి

"ఏంబావా?" పరుగెత్తుకొచ్చాడు పావనమూర్తి.

"ముహూర్తం సమీపించింది"

"చాలా సంతోషం."

"వరేగానీ .. " మన కండిషన్!"

"అంటే...." పావనమూర్తి కనుబొమ్మలు వాటేసుకో బోయాయి.

"అబ్బా.... అదేనండీ! కట్నం తాలూకు డబ్బు...?"

"క...ట్న...మా? నేనిస్తాననలేదే!" పావనమూర్తి గుడ్డలు చెమటతో తడిసిపోతున్నాయి.

"ఔను" అందరికి వినబడేలా "ఆ జాత పెళ్లిలో ఎవ్వరికి తెలీకుండా కనీసం నా కూతురూ, అల్లుడి గ్కూడా తెలీకుండా నా దగ్గర యాభై వేల రూపాయిలు వసూలు చేశారు గదా! నా వద్ద డబ్బు లేదంటె తలకాయ తాకట్టు పెట్టి తెమ్మన్నారు గదా! అవన్నీ ఇప్పుడన్నా గుర్తొచ్చుంటాయి..." అనేశాడు సీతాపతి

"ఛా నేనా...కట్నమా! ఆఁ....అదీ, అది మీవద్ద.... వాళ్లది ప్రేమ వివాహంగదా! బావగారు జోక్ చెస్తున్నారా?" పావనమూర్తి గొంతు తడారి పోతుంది.

'ప్రేమ వివాహమే' స్థాయి హెచ్చింది. "కాని అప్పటి కప్పుడు ఇల్లుతాకట్టు పెట్టి తెచ్చేదాకా మీరు పట్టు బట్టలేదూ!

"అయ్యో నేనా ఏమో!"

పెళ్లి పీటల మీంచిలేచి 'ఇచ్చెయ్ నాన్నా!' నళిని అందుకుంది కోపంతో "మావయ్యను బ్లాక్‌మెయిల్ చేసి తీసుకున్న యాభై వేలకు బదులుగా డెబ్బైవేలిచ్చేయ్!"

"అదెలాగే నువ్వూ నా కడుపు "

"ఉద్ధరించేందుకే పుట్టింది నాన్నా!" రఘురాంలో అపహాస్యం మితిమీరింది.

"అంటే !"

"అంటే.... మా పెళ్లిలో మా నాన్న ఏమిచ్చినా వడ్డీతో తిరిగివ్వాలని గదా ఒప్పందం." భూజాత గుర్తు చేసింది.

"ఛీఛీ, మన పరువు తీసావు నాన్నా!" ఆసహ్యంతో ఆదైపోతున్నాడు రఘురాం.

పావనమూర్తి అనపెట్టెలోంచి నడిచొచ్చిన డెబ్బైవేల రూపాయలు సీతాపతి చేతిలో కొచ్చాయి.

"ఆసంగతి తెలిసే మేమీ పంజేశాం బావా! వెలదప్పడం ఉత్తుత్తిదే....!"

ఆనంద్‌కుమార్ మురిసి పోతూ మంగళసూత్రమందుకున్నాడు. విజయగర్వం తొణికిసలాడింది నళినిలో.

పెళ్లి బాజాలు మోగాయి. "కుక్కకాటుకు చెప్పుదెబ్బ" అన్నాడో పెద్దమనిషి.

